# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 8 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


## ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 07 మనం న్యూస్:** ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ పరిధిలో రంగవల్లుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగాలలో ప్రజాస్వామిక సంస్కర ణ అనేది బయట ఎక్కడ నుండో వచ్చిందికాదని, మననుంచే వచ్చిందని, ప్రజాస్వామ్యం బలోపేతం చెందాలంటే ప్రతి పౌరుడు తమ బాధ్యతను గుర్తించి మెసులుకోవాలని దీనిలో భాగంగానే ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహింధర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎపిఎం అజయ్‌నాయక్, డిటి స్వప్న, విజయ్, పద్మ, మమత, తదితరులు పాల్గోన్నారు.

## రాబోయే ఎన్నికల దృష్ట సరిహద్దు రాష్టాల పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం

### – జిల్లా యస్.పి కె.అపూర్వ రావు

**నల్గొండ– సెప్టెంబర్ 7( మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా గురువారం జిల్లా ఎస్పి కె.అపూర్వ రావు ఐపిఎస్ అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫిరెన్స్ హాల్ నందు సమన్వయ సమావేశాన్ని నిర్వహించరు. ఈ సమావేశం నందు సూర్యాపేట జిల్లా యస్.పి యస్.రాజేంద్ర ప్రసాద్ %ఖాూ%, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , పలనాడు జిల్లా వై. రవి శంకర్ రెడ్డి %ఖాూ%,మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, కోదాడ డిఎస్పి ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తనపల్లి డిఎస్పీ ఆధినారాయణ, గురజాల డిఎస్పీ పల్లపురాజు, సంభందిత సర్కిల్ ఇన్స్పెక్టర్ లు యస్. ఐ లు మొత్తం 32 మంది అధికారులతో ఈ సమావేశం నిర్వహించడం జరిగినది. ఎన్నికల నియమావళి పరిరక్షణ ధ్యేయంగా బార్డర్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలియజేసిన జిల్లా ఎస్పీ ఈ సమావేశం నందు అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలక్షన్ల ముందు ఆ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం, ఎన్నికల నియమావళి అమలులో ముఖ్యమైన విషయాలు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయంతో ఎన్నికలు సాఫీగా సాగాలి అని ఈ సమావేశం నందు చర్చించి ఎజెండా అమలుకు కావలసిన ప్రణాళికను ప రి శీ లిం చా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అసాంఘిక చర్యలు అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాను, ప్రలోబాలను నిరోధిస్తూ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయడం కోసం స్వేచ్ఛను కల్పించడానికి, రక్షణ కల్పించడం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని సూచించారు. అనుకూల, ప్రతికూల పరిస్థితులను అన్నింటినీ అధిగమించడం కోసం అత్యంత అప్రమత్తంగా, ప్రణాళిక ప్రకారం పని చేయాలని సూచించారు. దీనికోసం సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉంచడం, సరిహద్దు అధికారులు ఒకరికొకరు పరస్పరం సమచారాన్ని చేరవేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపినారు.




## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

### – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,సెప్టెంబర్7,మనంన్యూస్:** పట్టణంలోని ఫణిగిరి రామస్వామి గట్టు కాలనీనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 100కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. అర్హులైన వారందరికి గృహలక్ష్మీపథకం ద్వారా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి

### – డీఎస్పీ ప్రకాష్

**హుజూర్‌నగర్,సెప్టెంబర్7,మనంన్యూస్:** ఈనెల 10,11తేదిలలో హుజూర్‌నగర్‌లో జరగనున్న ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్పీ ప్రకాష్ అన్నారు. పట్టణంలోని సీఐ కార్యాలయంలో గురువారం ముత్యాలమ్మ జాతర నిర్వాహణ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో డిఎస్పీ ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ.... ప్రతిసంవత్సరం ముత్యాలమ్మ జాతర హుజూర్‌నగర్ ప్రజలు అతిపెద్ద పండుగగా జరుపుకుంటారని దేవాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాతర నిర్వహణ కమిటీ సభ్యులు సౌకర్యాలు కల్పించాలన్నారు. సుమారు 50వేలమంది భక్తులు హాజర్ కానున్న ముత్యాలమ్మ జాతరలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును నిర్వహిస్తామన్నారు. ప్రజలు, భక్తులు పోలీసు వారికి సహకరించి ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ హరికృష్ణ, ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీసభ్యులు గుండా రమేష్, కంచెర్ల ఆరవింద్‌రెడ్డి, దొడ్డా నర్సింహరావు, వేముల నర్సయ్య, తండు ప్రసాద్, బెల్లంకొండ అమర్, ఇందిరాల నాగరాజు, నారబోయిన నర్సింహరావులు పాల్గొన్నారు. 9న జరిగే లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలి... ఈనెల 9వరకు నిర్వహించనున్న జాతీయ మెగా లోక్‌ఆదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని డీఎస్పీ ప్రకాష్ అన్నారు. హుజూర్‌నగర్ కోర్టు పరిధిలో సుమారు 4వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పోలీసు, న్యాయశాఖ సమన్వయంతో పనిచేసి కేసులు రాజీ పడేలా కక్షిదారులకు అవగాహణ కల్పించాలన్నారు.



# ఫసల్ బీమా యోజన పథకాన్ని సవరించాలి

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 07 మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫసల్ బీమా యోజన పథకం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని, ఆ పథకాన్ని సవరించి సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు మల్లు నాగార్జునరెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మండారి డేవిడ్ కూమార్, రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మురుగుండ్ల లక్ష్మయ్యలు అన్నారు. గురవారం పట్టణంలోని మల్లు వెంకట్ నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రైతు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు ప్రభుత్వం 50 శాతం కలిపి మద్దతు ధరను ఎమ్ఎస్ స్వామినాథన్ సిఫారసు మేరకు చెల్లించేలా చట్టం చేయాలనిఅన్నారు. వాతవరణంలో మార్పుల నేపథ్యంలో




కరువుకటకాలు, వరదల వలన పంట సంబంధిత వ్యాధులు వంటి వాటి వలన నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని, వ్యవసాయ కుటుంబాలు అప్పుల ఊబి నుండి విముక్తి చేయడానికి సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కేంద్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్ని నేరవేర్చాలని అన్నారు. నేడు పట్టణంలో మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించే సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టిపెల్లి సైదులు, వెంకటరెడ్డి, శంకర్, శేఖర్, మోహన్,సైదులు తదితరులు పాల్గోన్నారు.

# అధికారంలోకి వస్తే పెండింగ్ పనులను పూర్తి చేస్తాం

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 07, మనం న్యూస్ :** కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో వున్న పనులన్ని పూర్తి చేస్తామని టిపిసిపి ప్రదాన కార్యదర్శి చలమల్ల కష్ణారెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్ర కార్యక్ర మంలో భాగంగా గురువారం మండలంలోని కోతులాపురం, గుడిమల్కాపురం, కుర్మకొత్తగూడెం, పుట్టపాక గ్రామాల్లో పర్యాటించి ఇంటింటికి డిక్లరేషన్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చల్లమల్ల కృష్ణారెడ్డి మాట్లాడూతు ప్రతి గ్రామంలోని రోడ్ల వ్యవస్త అస్తవ్యస్తంగా వుందని కాంగ్రేస్ అధికారంలోకి రాగానే మండలం నుండి మండలం వరకు డబల్ రోడ్లు, ప్రతి ఊరులోని లింక్ రోడ్లును మరమత్తు చేయిస్తామని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఉద్యోగాలు లేని నిరుద్యోగులకు నిరుద్యోగబృతి, రైతులకు పనిముట్ల పై సబ్సిడి అందజేస్తామన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఏకరాకు రూ.15వేల రైతు బందు అందజేస్తామన్నారు. 2004 నుండి 2014 వరకు ఆర్యోగ శ్రీ కింద రూ.2లక్షల ఘనత కాంగ్రేస్ పార్టీదన్నారు.బీఆర్ఎస్ పార్టీ వచ్చి కుంగలోకి తోక్కి ఎక్కడ లేకుండా చేసిందన్నారు.ప్రతి ఒక్క ఆనార్యోగస్తునికి రూ.5లక్షల స్కీం వర్తించే విధంగా చేస్తామన్నారు. ఉప ఎన్నికల్లో చేస్తానని చేప్పిన అభివృద్ధి పనులు నామా మాత్రంగా చేసి చేతులు దులుపుకునే ప్రయాత్నం



చేస్తునారన్నారు. కాంగ్రేస్ పార్టీ గెలుపు కోరకు ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడునియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ బూత్ స్దాయి పరిశిలనకు విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ, కర్ణాటక ఎమ్మెల్యే శ్రీనివాస్ మన్నె , కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్, గూడూరి వెంకట్‌రెడ్డి, మందుగుల బాలకష్ణ,తదితరులు పాల్గోన్నారు.

# చల్లకుండ ఎత్తి ముత్యాలమ్మ జాతర ప్రారంభం

**హుజూర్‌న గర్,సెప్టెంబర్7, మన ంన్యూస్:** హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల10 నుండి 14 వరకు జరగనున్న ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు గురువారం చల్లకుండ ఎత్తే కార్యక్రమం ద్వారా మొదలైనాయి. ఉత్సవ కమిటీ సభ్యులు ముత్యాలమ్మ జాతర పనులను ప్రారంభిస్తు పట్టణంలోని వార్డులలో అన్ని బజార్లలో ఇంటింటికి తిరుగుతూ సల్లఅన్నం ప్రసాదాలు, బోనాలు స్వీకరించే కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈనెల 10న ఆదివారం రోజు పెద్దముత్యాలమ్మ తల్లి, 11న సోమవారం చిన్నముత్యాలమ్మ తల్లి, 14న గురువారం కనకదుర్గమ్మ అమ్మవార్లకు భక్తులు మొక్కులు, బోనాలు, ప్రభబండ్లతో దేవాలయం చుట్టు ప్రదర్శనలు చేస్తారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవకమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర ఉత్సవకమిటీ సభ్యులు, కులపెద్దలు



పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**గరిడేపల్లి,సెప్టెంబర్7,మనంన్యూస్:** నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కందుల శంభిరెడ్డి, అలివేలమ్మ మంజూరైన రూ. 80వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇంటి వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వీరంరెడి



లక్ష్మీశంభిరెడ్డి, కందుల శంభిరెడ్డి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు



**తిరుమలగిరి సెప్టెంబర్ 07 మనం న్యూస్:** ఈ నెల 11 నుండి 17వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లెంల యాదగిరి కోరారు. గురువారం మండల కేంద్రంలో తణుకు ఆశోక్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రైతాంగ సాయుధపోరాట వారోత్సవాలను నియోజకవర్గంలోని అన్ని మండలాలలో జరుపాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని తొండ గ్రామంలో అమరవీరుల స్తూపం వద్ద అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటు భూమి కోసం, భూక్తికోసం వెట్టి చాకరి విముక్తి కోసం పోరాడి పదిలక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర నేటి తరానికి తెలియజేసే విధంగా కార్యక్రమం చేపడుతున్నామని, సాయుధ పోరాటంలో దోరలు, భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల, జమీందార్లుతో పోరాడి పేద ప్రజలకు మూడువేల గ్రామాలలో భూములు పంచి ప్రజారాజ్యాన్ని కాపాడారని గుర్తు చే శారు. పోరాటంలో అమరులైన 4500 మంది స్మారకార్థం ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు, సెప్టెంబర్ 17న హైదారాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రైతాంగ సాయుధపోరాటల వారోత్స ముగింపు సభకు అందరు వేలాదిగా తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి తప్పిరాల శ్రీకాంత్, ఎక్బాల్, మల్లయ్య,ఫయాజ్, సత్తయ్య, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



**తుంగతుర్తి సెప్టెంబర్ 07 మనం న్యూస్:** భారత రాజ్యంగ నిర్మాత డా. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మండల పరిధిలోని వెంపటిగ్రామం లో గురువారం గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మా సత్యనారాయణగౌడ్, అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ, బిసి,మహిళల అభ్యున్నతి బంగారు బాటలు వేసిందని, తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడిచి అంబేద్కర్ ఆశయ సాధనకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కొబ్బరికాయను కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీరస్వామి, నాయకులు వెంకన్న, నవీన్, నాగయ్య, హరీష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు చరణ్, అంబేద్కర్, ఎల్లయ్య, సుధాకర్, పరుషరాములు, వీరయ్య, మురళీ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## మధ్యంతర భృతిని ప్రకటించాలి

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 07మనం న్యూస్:** జూలై నుండి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండవ పిఆర్సీని అమలు చేయాల్సి ఉందని, వెంటనే ఒక కమిటీని నియమించి మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గోనిమాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మనఊరు మనబడి పథకం ద్వారా మౌళిక వసతులను కల్పించాలని, వాటి రక్షణకు, పరిశుభ్రతకు సర్వీస్ పర్సన్‌ను నియమించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించి కోర్టు కేసులను పరిష్కరించి వెంటనే బదీలలను చేపట్టాలని, వివిధ గురుకులాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మినిమమ్ బేసిక్ పే అమలు చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి అనిల్, జిల్లా కోశాధికారి వెంకటయ్య, వెంకన్న, దామోదర్, రమేష్, పాపిరెడ్డి, శ్రీనివాస్, పాల్గోన్నారు.

# పేద ప్రజలకు అండగా కళ్యాణలక్ష్మీ పథకం

**పెద్ద అడిశర్లపల్లి ఆగస్టు 07(మనం న్యూస్):** దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసాసీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగ,అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారు.ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ పేద ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంటుంది అని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలానికి చెందిన 57మందికి రూ 57లక్షలు చందంపేట మండలానికి చెందిన 5మందికి రూ. 5లక్షలు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు .ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు.పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు.సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా,అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని అన్నారు.ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు.ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని కేవలం బిఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని అన్నారు.ప్రభుత్వ ఆస్పతుల్లో ప్రసవం,కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు.ఈ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ కే దక్కుతున్నదని అన్నారు. కళ్యాణ లక్ష్మీ,షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని రవీంద్ర కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అడిశర్లపల్లి ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ వెల్లుగురి వల్లపు రెడ్డి,అర్వపల్లి సరిత నర్సింహ,రమావత్ చందు,గుండాల శ్రీనివాస్ యాదవ్,తహశీల్దార్ శ్రీనివాస్ రావు, శ్రీను,స్వామి, కిషన్,రవి,తదితరులు పాల్గొన్నారు.



## మొండితోక బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటు:డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్



**అనంతగిరి,సెప్టెంబర్07మనం న్యూస్:** మొండితోక బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని డా,,మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని వసంతపురం గ్రామంలో గుండెపోటుతో మరణించిన మొండితోక బాలయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి తక్షణసాయంగా 5000 రూపాయలు అందించిన తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా,, అంజి యాదవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని కుటుంబంలో పెద్ద దిక్కున కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిన వ్యక్తిని బాలయ్య కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబం అని వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని అంజి యాదవ్ అన్నారు.వారి వెంట తెలంగాణ బీసీ సంఘం నాయకులు కతిమాల వెంకన్న,మొక్క రమేష్,మొండితోక బాబు,రాములు,నెమ్మది నాగేశ్వరరావు,నెమ్మది శ్రీను,మొండితోక వెంకటేశ్వర్లు,ప్రవీణ్,బాబు తదితరులు ఉన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం





**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాస పద్మా రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ దేవేళ్ళ శ్రీధర్ అజ్ఞానం అనే అంధకారంను తొలగించే గురువుల ప్రాధాన్యతను కొనియాడుతూ శాలువాలతో, పూలమాలలతో ఉపాధ్యాయులందరినీ సత్కరించడం జరిగింది. ప్రత్యేకంగా మొరిపిరాల పాఠశాల నుండి జిల్లా స్థాయికి ఉత్తమ ఉపాధ్యాయునిగా జూకంటి కర్ణాకర్ ఎంపిక కావడం సంతోషం అని సార్ పని విదానాన్ని కొనియాడుతూ అవార్డుకు అన్నిరకాల అర్హుడు అని తెలుపుతూ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, సుజాత, నాగమల్లు, సత్యం, గ్రామ పెద్దలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నేషనల్ లోక్ అదాలత్ ద్వారా కేసుల తక్షణ పరిష్కారం



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 7 మనం న్యూస్):** నాగార్జున సాగర్ విజయపురి టౌన్ ఎస్ఐ ఎస్. సంపత్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, సెప్టెంబర్ 9వ తారీఖున కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉంది కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్ర ౼మైజ్ ) రాజీ చేసుకునేందుకు అవకాశం వచ్చినది.రాజీ చేసుకునే ఇరు వర్గాలు సెప్టెంబర్ 7 నుండి సెప్టెంబర్ 9 వరకు సంబంధిత పోలీసు స్టేషన్‌కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించ బడును .సమాచారం కోసం కోర్ట్ కానిస్టేబుల్ శేఖర్ 7659966384 ను సంప్రదించగలరు. 1. డ్రంక్ అండ్ డ్రైవ్ కేస్ లు 2. పెట్టీ కేస్ లు3. యాక్సిడెంట్ కేసులు 4. కొట్టుకున్న కేసులు5.చీటింగ్ కేసులు 6.చిట్ ఫండ్ కేసులు 7. భూతగాదాలు కు సంబంధించిన కేసులు8. వివాహ బంధానికి సంబంధించిన కేసులు9. చిన్నచిన్న దొంగతనం కేసులు మొదలైనవి.ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. దీనికోసం తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాల్సిందిగా కోరుచున్నము

## మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కోదాడ,సెప్టెంబర్ 07మనం న్యూస్:**కోదాడ పట్టణంలోని గల మాస్టర్ మైండ్ పాఠశాలలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలతో చూపరులను అలరించారు.అనంతరం పాఠశాలల్లో ఉట్లు కొట్టే కార్యక్రమం తో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో కేక పుట్టించాయి.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పోట్ల రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు పండుగల ప్రాధాన్యత ను తెలుసుకోవాలన్నారు .శ్రీకృష్ణుని లీలాలు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో టీచర్స్,సుజాత,శ్రీనివాసు,ప్రమోద్,పణి విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి కళ్యణోత్సవంను విజయవంతం చేయాలి



**పెద్ద అడిశర్లపల్లి:ఆగస్టు 07(మనం న్యూస్):** ఈనెల 9 వ తేదిన మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించనున్న శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పెద్ద అడిశర్లపల్లి జడ్పీటిసి అలుగుబెల్లి శోభారాణి ఏవీరెడ్డి కోరారు .గురువారం మండల కేంద్రంలోని ఆమె నివాసంలో కళ్యాణోత్సవం సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఆమె మాట్లాడుతూ ఇట్టి కళ్యాణఉత్సవం కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి,ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరవుతునట్లు ఆమె తెలిపారు.రేపు 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉత్సవ మూర్తుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలి పారు.కళ్యాణోత్సవంలో మండలంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో పల్లె సత్యనారాయణ గౌడ్, ధర్మారెడ్డి, పిల్లి యాదగిరి,శ్రీనివాసరెడ్డి, లింగయ్య ,కొండల్, నారాయణదాసు నాగేష్, శ్రీను,నరేందర్,నాగరాజ్, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నోముల భగత్



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 7 మనం న్యూస్):** నాగార్జునసాగర్ మున్సిపాలిటీ, హిల్ కాలనీ కి చెందిన పున్న పార్వతి -నాగభూషణం కుమారుడు ఉదయ్ కుమార్ -గాయత్రి వివాహ వేడుకకు హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బిన్ని, హర్ష,శివ,మహేష్ నితిన్, అర్జున్, వెంకట్, వాసు, ప్రశాంత్, రాము, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు

**– ఇప్పటికే 9 వేల మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు**
**– టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న నాలుగు గ్రామాల కాంగ్రెస్ , బిజెపి నాయకులు**
**– టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**





**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆలేరులో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కాంగ్రెస్ పార్టీ , బిజెపి ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మోట కొండూరు, ఆలేరు మండలాల నుండి మాటూరు, తూర్పు గూడెం, పిట్టలగూడెం, అహ్మద్ నగర్ రామాజీపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు సుమారు 500 మంది తమ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గంలో చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గ నుండి ఇప్పటివరకు 9వేల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారని ,బిజెపి నుండి సుమారు రెండువేల మంది బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారని అన్నారు. సబ్బండ వర్గాలకు అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతిరోజు వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు మాటూరు గ్రామం నుండి బిజెపి సీనియర్ నాయకులు బైరపాక ఉప్పలయ్య బిజెపి నాయకులు జంపాల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు బైరపాక కృష్ణ గంగరాజు రాములు మాటూరి గంగాధర్, తూర్పు గూడెం కు చెందిన అందే నరేష్ కాంగ్రెస్ యూత్ ఎక్స్ప్రెస్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అందే నర్సింగ్ రావు, కొత్త శేఖర్ కాంగ్రెస్ నాయకులు గజరాజుల శంకర్, రామాజీపేట అహ్మద్ నగర్ నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పెరుమాళ్ళ ముత్యాలు మొగిలిపాక రాజు, పేరుమాల్ల రుక్కయ్య ,దారపోగుల కృష్ణ, పి రామ్ నర్సయ్య, పిట్టలగూడెం నుండి కాలయ విజయ టి అనసూర్య టి రామోజీ కే గోపాల్ కె జగన్ తదితరులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్,ఎంపీపీ పల్లా వెంకట్ రెడ్డి , పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి ,గంగుల శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి పల్లా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్ మాటూరు గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, తూర్పు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఆశయ్య రామాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఎం రామచందర్ తూర్పు గూడెం సర్పంచ్ శ్రీశైలం రామాజీపేట సర్పంచు మొగిలి పాక తిరుమలే రాజేష్ రమేష్ తిరుమల రమేష్ మాటూరు సర్పంచ్ స్వప్న స్కైలాబ్ రెడ్డి, ఎక్స్ ఎక్స్ ఎంపీటీసీ యాదగిరి ఎస్టీ మండల అధ్యక్షుడు అంగడి అరవింద్, ఆర్య స్వామి గౌడ్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 7 (మనం న్యూస్) :** నియోజకవర్గంలో పలువురి కార్యకర్తల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ , డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి . ఈ సందర్భంగా నూతన వధూవరుల ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ గంగమ్మ తల్లి ఆలయానికి శంకుస్థాపన



**త్రిపురారం,సెప్టెంబర్ 7 మనం న్యూస్:** మండలం అల్వాలపాడు గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్ త్రిపురారం మండలం, అల్వాలపాడు గ్రామంలోగ్రామస్తుల ఆహ్వానం మేరకు పాల్గొని శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న లినాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమం లో నిడమానూర్ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బహునూతల నరేందర్, పాక్స్ చైర్మన్ జైరాం నాయక్, మాజీ ఎంపీపీ దూళిపాలా రామచంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి,మండల సీనియర్ నాయకుడు మడుపు వెంకటేశ్వర్లు, అల్వాల పాడ్ సర్పంచ్ చెవుల రామయ్య, సర్పంచ్ లు సుశీల్ నాయక్, గుడ్లపల్లి సునీత -వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సేవనాయక్,రాయణబోయిన వెంకన్న, సిద్ధతి కృష్ణ, చంద్రమోహన్, నూనె చెన్నల్,మట్టయ్య,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు



**త్రిపురారం, సెప్టెంబర్ 7 మనం న్యూస్:** మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిఅదే విధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గుండె బోయిన కోటేష్ యాదవ్, గుండె బోయిన వెంకన్నా యాదవ్, జానపాటి సతీష్ యాదవ్, నగేష్ యాదవ్ , ప్రసాద్,గుండె బోయిన రామయ్య యాదవ్,కంచుగంట్ల వెంకన్న, శ్రీకాంత్,నాగరాజు, కోటేశ్, యాధు, కొటేశ్, ఆంజనేయులు, వినోద్, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**త్రిపురారం, సెప్టెంబర్ 7 మనం న్యూస్:** మానవ సేవే మాధవ సేవలి లిఅనే మన పాండురంగారెడ్డి ఈరోజు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యం నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం గుంటిపెల్లి అన్నారం గ్రామంలో లి అంగరాజు రమేష్ నర్సయ్య కాలం చెల్లించడం జరిగినది కావున బుసిరెడ్డి ఫౌండేషన్ తరుపున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది అదే విధంగ మన నియోజకవర్గం లో చనిపోయి ఆర్థికంగా ఇబందివున్న నిరుపేద్ద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధం గా ఉంటుంది సహాయం కోసం సంప్రదించ వలసిన లికాంటాక్ట్ నెంబర్ 91103 62628, 9346534535 బుసిరెడ్డి ఫౌండేషన్ నాగార్జున సాగర్ నియోజకవర్గం కో – ఆర్డినేటర్ మండలి లింగయ్యలి

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**– నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్గొండ -సెప్టెంబర్ 7 (మనం న్యూస్ ):** ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు .నల్గొండ జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశము గురువారం టీఎన్జీఎస్ భవన్ లో ఈరోజు జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ చాలా కష్టపడుతున్నారని ప్రజలకు అనునిత్యం సేవలందిస్తున్నారని ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉన్నారని,ఇదేవిధంగా మీరు పని చేస్తూ ఉండండి అని తెలియజేస్తూ మీకు మంచి జరిగే విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు అందరినీ నియమిత కాలంలో పర్మినెంట్ ఉద్యోగులుగా చేసే పూర్తి అవకాశాలను ప్రభుత్వం ఆలోచిస్తుందని అందుకుగాను తన నుండి పూర్తి సహాయ సౌకర్యాలు అందుతాయని రాష్ట్రస్థాయిలో ఇట్టి విషయాన్ని తన పరంగా తెలియజేస్తారని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నాయకులు జి లింగయ్య వై శేఖర్ రెడ్డి ఏ నాగరాజు జి శివ చరణ్ కే కళ్యాణి ఎస్ చాముండేశ్వరి, రాష్ట్రస్థాయి నాయకులు పులి లక్ష్మయ్య కే సంతోష్ గోవర్ధన్, విజయలక్ష్మి బిందు ప్రసాద్ నజీర్ యాదయ్య మొదట వారు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రవణ్ కుమార్,కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, కోశాధికారి మేడి జయరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి,జిల్లా ఉపాధ్యక్షులు జే శేఖర్ రెడ్డి,సహాయ కార్యదర్శి వి భాస్కర్,ఐసిడిఎస్ ఎంప్లాయిస్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, నల్గొండ కోశాధికారి భీమనపల్లి దుర్గా, నాలుగో తరగతి ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఏ బిక్షమయ్య పాల్గొన్నారు.



# కన్నుల వైభవముగా జరిగిన శ్రీ కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి పునః ప్రతిష్ట మహోత్సవం



**దామరచర్ల సెప్టెంబర్ 7 (మనం న్యూస్ ) :** ఆధ్యాత్మికత, మత సంప్రదాయల ప్రకారం శ్రీ శ్రీ శ్రీ కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవాలయ పున:ప్రతిష్ట నిర్మాణానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు, తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ మరియు అగ్రోస్ చైర్మన్ లు ఇస్లావత్ రామచందర్ నాయక్, తిప్పన విజయసింహ రెడ్డి గార్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అమ్మ వారని, అని ప్రస్తుతం గిరిజనులతో పాటు అన్ని వర్గాల ప్రజలు దర్శనం చేసుకుంటారని అలాగే మన రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కుడా భక్తులు అమ్మవారి రోజైన ఆదివారం రోజు పెద్ద ఎత్తున పూజలు చేసుకుంటారని తెలిపారు. భక్తుల మనోభావాలను గుర్తించి, ఇక్కడ సకల సౌకర్యాల కోసం ప్రభుత్వం దేవాదాయ శాఖ ద్వారా 55 లక్షల రూపాయల వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం నిమిత్తం ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మ వారి దయ ప్రజలందరిపై ఉండి తెలంగాణ రాష్ట్రంలో ఇలాగే సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఇందుకోసం మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారు కూడా అనేక కార్యక్రమాలు చేపట్టారని ఇందులో భాగంగానే అర్చకులకు నెలకు 6 వేల గౌరవ భ్రుతి నుంచి నేడు 10 వేల కు పెంచుకున్నామని తెలిపారు. ముమ్ముందు కూడా ఇలాగె మనందరి మద్దతుతో కెసిఆర్ గారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే మరీన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమములో రాష్ట్ర %దీ=ా% నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, %ణజమీా% వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం సంపత్, %వీ్రా% ధీరావత్ నందిని రవితేజ, %గ్రుజ% అంగోతు లలిత హతిరాం నాయక్, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ %ూవీజ% చైర్మన్ చిట్టిబాబు నాయక్, యూసఫ్, పెద్ద కోటి రెడ్డి, దారాగాని వెంకటేశ్వర్లు, వైస్ %వీ్రా% కటికం సైదులు రెడ్డి, సోము సైది రెడ్డి, స్థానిక %వీుజ% ధీరావత్ శారద పాచు నాయక్, బాల లక్ష్మి సత్యనారాయణ, ధీరావత్ వెంకటేశ్వర్లు, తోల్చ నాయక్, హనిమి రెడ్డి, పరంగి సురేష్, చంద్ర శేఖర్,తులసిదాస్ నాయక్,మానా నాయక్, ఎర్ర నాయక్, పోకల రాజు, చొక్కా రావు అన్ని గ్రామా సర్పంచ్ లు, %వీుజ% లు, ఆలయ చైర్మన్ ధీరావత్ భాష్య నాయక్, %దీ=ా% గ్రామ శాఖ అధ్యక్షులు సేవా నాయక్, బాలశంకర్, కందుల నాగి రెడ్డి, కో ఆప్షన్ నాగుల్ మీరా, జనార్ధన్ నాయక్, ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండా రెడ్డి, మెగా నాయక్, ప్రసాద్ నాయక్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### – ఉట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**చిట్యాల, సెప్టెంబర్ 7(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణంలో శ్రీకృష్ణ యాదవ సంఘం చిట్యాల మున్సిపల్ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలో భాగంగా ఉట్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జడల ఆది మల్లయ్య పెద్ద గొల్ల సారధ్యంలో పూజలు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి చేతుల మీద ఉట్ల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఉట్ల ను కొట్టిన విజేత సాధం కృష్ణ తేజ. తండ్రి. సాదం యాదయ్య. పెద్దబాయి గూడెం వాస్తవ్యులు. విజేతకు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులందరు పాల్గొన్నారు మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రజలు, పట్టణ పెద్దలు ఉట్టి కార్యక్రమాన్ని వీక్షించడానికి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఆక్రమించిన పాత బస్టాండ్ కూరగాలయల మార్కెట్ స్థలాన్ని కాపడాలని అఖిలపక్షం నాయకుల నిరసన



**మోత్కూర్ :** మోత్కూర్ పాత బస్టాండ్ కూరగాయల మార్కెట్ స్థలాన్ని ఆక్రమించిన వారి నుండి అట్టి స్థలాన్ని కాపాడాలంటూ మోత్కూర్ అఖిలపక్ష నాయకులు గురువారం నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూఅవిశెట్టిఅవిలిమల్లు,గుండెగోని రామచంద్రు, అన్నెపు వెంకట్,గడ్డం నరసింహ,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పుల్కరంమల్లేష్, బొల్లుయాదగిరి, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య, గడ్డం లక్ష్మయ్య మరియు బోడ శ్రీను లపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూసున్నారని అట్టి నిర్మాణం అక్రమమని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు అక్రమనదారులకు వత్తాసు పలుకుతూ ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని ఇలాంటి అక్రమ కేసులకు భయపడబోమని రేపు రేపు జరగబోయే ఎన్నికలలో ప్రజలే మీకు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం పోలీసులు అఖిలపక్ష నాయకులపై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల పక్షం తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొని అక్రమంగా పెట్టిన కేసులను భయపడబోమని ముందు ముందు ప్రభుత్వ అక్రమాలపై ఇంకా గట్టిగా కొట్లాడుతాం అని అన్నారు.

## మోత్కూర్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**మోత్కూర్, సెప్టెంబర్ 7( మనం న్యూస్):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఉట్టి కొట్టారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో కౌన్సిలర్ పురుగుల వెంకన్న, యాదవ సంఘం నాయకులు జంగ శ్రీను, పురుగుల మల్లయ్య, అవిశెట్టి స్వామి, మేడబోయిన నరేష్, జంగ సతీష్, రమేష్, సోమయ్య, రాములు, సతీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరుగు బీసీల సింహ గర్జనను విజయవంతం చేయాలి

### – జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి

**వలిగొండ, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** ఈనెల సెప్టెంబర్ 10న హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియం మైదానంలో జరిగే బీసీల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి పిలుపునిచ్చారు. వలిగొండ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో బీసీల సింహగర్జన గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి పాల్గొని మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే వాడు కుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యేల జాబితాలో జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర అన్యాయము చేశారన్నారు. 55 శాతం ఉన్న బీసీలకు కేవలం 23 ఎమ్మెల్యే టికెట్లు మాత్రమే ఇచ్చి, ఒకే సామాజిక వర్గానికి 40 టికెట్లు ఇచ్చి, బీసీలను మోసం చేశారని అన్నారు. ఎమ్మెల్యేల టికెట్ల జాబితా ను సవరించి బీసీలకు జనాభా దామాషా ప్రకారం 60 టికెట్లు ఇవ్వాలని, లేనిపక్షంలో బీసీల చేతిలో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని ఆయన అన్నారు. మిగతా పార్టీలు కూడా బీసీలకు 60 శాతం టికెట్లు ఇవ్వాలని ఆయన అన్నారు. వలిగొండ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీలందరూ ఇంటికి ఒక్కరు చొప్పున గ్రామానికి ఒక వాహనం చొప్పున బీసీలంతా పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ బీసీల సింహ గర్జనను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు దిలీప్ మహేంద్ర, రాగిర్ మల్లేష్, వలిగొండ టౌన్ అధ్యక్షులు నానంచెర్ల రమేష్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు బాలచారి, యువజన బీసీ సంఘం కార్యదర్శి బొడిగ మహేందర్, బీసీ సంఘం నాయకులు బత్తిని వెంకటేష్ గౌడ్, బుచ్చి బాబు, ఎక్కల్ దేవి శ్రీనివాస్, రచ్చ సంతోష్, మార్క వెంకటేష్, పిషక శంకర్ తదిరులు పాల్గొన్నారు.



## యదగిరిగుట్టలో సంఘీభావ భారత్ జోడో యాత్ర చేపట్టిన బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 7 (మనం న్యూస్) :** యదగిరిగుట్ట పట్టణంలో భారత్ జోడో యాత్ర కు సంఘీభావంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి పాదాల వరకు పాదయాత్ర చేశారు.ముందుగా అంబెద్కర్,జగ్జివన్ రామ్ విగ్రహలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా యదగిరిగుట్టలో పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు.భారత దేశ ప్రజలను ఏకం చేయాలనే ఆలోచన తో జోడో యాత్ర చేపట్టారని.అటుదేశంలో,రాష్ట్రల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ గుండు నరసింహ గౌడ్ గుండ్లపల్లి నరసింహ గౌడ్ గుడ్ల నరేష్ రాజేష్, బొజ్జ సాంబేష్ వెంకటేష్ శ్రీను పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 07 (మనం న్యూస్):** మండల కేంద్రంలో ని 8 వ వార్డులో చేపట్టిన అండర్ డ్రైనేజ్ పనులను పరిశీలించడం జరిగింది ప్రతి వార్డ్ లో చేపట్టిన పనుల గురించి పరిశీలన చేశారు పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలానీ కోరాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్, మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు, ఉపసర్పంచ్ పందుల పవిత్ర శీను, ఎరుకొండ శ్రీనివాస్, ఏస్ ఐ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి ..!

**– రూ. 55 లక్షలతో ఆలయ పునర్నిర్మాణ పనులు ..!**
**– శాసన మండలి ఛైర్మన్ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 07 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం నుంచి ఏపీతో పాటు ఇతర ప్రాంతాల నుంచి నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలో కొలువైన శ్రీ కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు వస్తుంటారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం దేవాదాయ శాఖ నుంచి రూ. 55 లక్షలతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడుతోందని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. గురువారం శ్రీ కల్లేపల్లి బంగారు మైసమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ట్రైకార్, ఆగ్రోస్ ఛైర్మన్లు ఇస్లావత్ రాంచందర్ నాయక్, తిప్పన విజయసింహారెడ్డితో కలిసి శంకుస్థాపన చేసింద్రు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్యదైవంగా ప్రత్యేక పూజలందుకుంటున్న బంగారు మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో అన్ని వసతులను కల్పించనున్నట్లు చెప్పారు. సంక్షేమ, అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఆచరించే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ధీరావత్ స్కైలాబ్ నాయక్, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ బైరం సంపత్, ఎంపీపీ నందిని రవితేజ,జెడ్పీటీసీ ఆంగోతు లలితహతీరాం నాయక్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ వీరకోటిరెడ్డి,మాజీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, వైస్ ఎంపీపీ కటికం సైదిరెడ్డి, ఈవో గుజ్జుల కొండల్ రెడ్డి తదితరులున్నారు.

## గుడిపాటిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చిట్యాల :** చిట్యాల మండలం ఎలికట్టే గ్రామం ఇటీవల చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ తండ్రి గుడిపాటి ముత్యాలు మరణించడంతో గురువారం 10వ రోజు సందర్భంగా వారి నివాసంలో చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొండేటి మల్లయ్య, నల్గొండ జిల్లా డి సి సి ఉపాధ్యక్షుడు పోకల దేవదాస్, నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్, క ట్టంగూర్ మాజీ జెడ్పిటిసి నరసింహ, నకిరేకల్ మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, నల్గొండ జిల్లా నాయకులు యాస కరుణాకర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరమశించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో చిట్యాల మండల నాయకులు గొర్ల పాటి చంద్రశేఖర్ , మేడిశెట్టి ఉమా శంకర్, మండల ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు జంపాల వెంకన్న, ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ుడు నాగార్జున యాదగిరిమాజీ సర్పం చ్ గుండె పద్మ నరసింహ, మాజీ ఎంపీటీసీ పొలాగోని సత్తయ్య గౌడ్, ఉపసర్పంచ్ సాగర్ల యాదయ్య, మాజీ 6వ వార్డ్ నెంబర్ కొండ ఎల్లయ్యవార్డ్ నెంబర్ ఉయ్యాల పెంటయ్య మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ గౌడ్ కార్యవర్గ సభ్యుడు ఉయ్యాల రవి ,పెరిక శంకరయ్య యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బద్దుల మహేష్ యాదవ్ , గుడిపాటి రాము ,జాల స్వామి ,కొండ గురువయ్య ,కొండ అంజయ్య, గుత్తా రాజీ రెడ్డి, కొండ సత్తయ్య ,ఉయ్యాల నర్సింహా , జెల్లెల నరసింహ , ఐతరాజు సత్తయ్య , ఐక్య రాజు సైదులు ,కొండ శివ ,కొండ లింగుస్వామి ,ఒరుగంటి శంకరయ్య , షేక్ ఖాదర్ బాబా , గుడిపాటి అంజయ్య ,కొండ శివ , ముషం ఉపేందర్...నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి..!

**– శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 07 (మనం న్యూస్) :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక వేడుకలను జరుపుకుంటూ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నాగార్జున నగర్ లోని యాదవ సంఘం భవనంలో మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరావు, నోముల భగత్, గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను పునరుద్ధరిస్తున్నారన్నారు. యాదాద్రి టెంపుల్ తరహాలోనే ఇతర ప్రాచీన ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంన్నందున ఆ ఆలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందన్నారు. జీవన విధానంలో భాగమైన ఆలయాలను సందర్శిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతాలన్ని పర్యాటక పరంగా అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నేత మట్టపల్లి సైదులు యాదవ్, మిర్యాలగూడ నియోజక వర్గ యాదవ సంఘ నాయకులూ కట్టెబోయిన శ్రీనివాస యాదవ్, పగిడి రామలింగయ్య యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జంగా లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, యర్రయ్య, పసుల కాశయ్య, సంకబుడ్డి సత్యం, గుడిపాటి కోటయ్య, మహేష్ యాదవ్, నందకిషోర్ తదితరులున్నారు.

# మిర్యాలగూడలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..!

**– బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటే – మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 07 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ జెండాను మిర్యాలగూడలో ఎగురవేయటమే లక్ష్యమని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రాహుల్ హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టి ఏడాది కంప్లీటైనందున గురువారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్పేట ఫ్లై ఓవర్ నుంచి ఈదులగూడ చౌరస్తా వరకు పాదయాత్ర చేపట్టారు. కేంద్రంలో, రాష్ట్రంలో అవినీతి భాగా పెరిగిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ రెండు ఒకటేనని పరస్పరం బహిరంగ విమర్శలకే పరిమితమై అవినీతిపై చర్చ జరగకుండా చర్యలను చేపట్టకుండా సామాన్య పేద ప్రజలను వంచన చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. లిక్కర్ స్కాం నుంచి ఇతర అంశాల్లో అవినీతి ఆరోపణలు చేసిన బీజేపీ నేతలు ఇప్పుడు ఎందుకు సైలైంటయ్యారన్నారు. దశాబ్దాల పాటు పాలన చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్ట్ లను నిర్మించింది. సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపీపీ సునీత కృపయ్య, టీపీసీసీ సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య, పగిడి రామలింగ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్ , కౌన్సిలర్లు దేశి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, జానిపాష, ఎంపీటీసీలు బెజ్జం సాయి, ఇజ్రాయిల్, బంటు కిరణ్ అంజిరెడ్డి, సిద్ధూ నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**వేములపల్లి సెప్టెంబర్ 7( మనం న్యూస్):** మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గురువారం ఘనంగా బోనాల పండుగను జరుపుకున్నారు. మహిళలు వేకువ జామునే లేచి తలంటు స్నానాలు చేసి నూతన పట్టు వస్త్రాలు ధరించి కొత్త కుండలో అమ్మవారికి నైవేద్యం వండి కుండకు పసుపు కుంకుమలు పూసి వేపమండలతో అలంకరించి డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు.అనంతరం అమ్మవారికి తమ మొక్కలు సమర్పించుకొని తమ పిల్ల పాపాలతో పాడిపంటలను చల్లగా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. బోనాల పండుగకు వివిధ గ్రామాలలో ఉన్న ఆడపడుచులు అంతా ఒక చోటికి చేరడంతో పండగ వాతావరణం నెలకొంది.

## అవార్డులు బాధ్యతను పెంచుతాయి



**మోత్కూర్:** అవార్డులు బాధ్యతలను పెంచుతాయని ప్రజా భారతి అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. ప్రజా భారతి పూర్వ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయురాలు మర్రి జయశ్రీ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా గురువారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశ్రీ విద్యా బోధనలో అంకితభావం కలిగిన ఉపాధ్యాయురాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజా భారతి సంస్థ సభ్యులు జయశ్రీ గారికి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా భారతి ప్రధాన కార్యదర్శి గుమ్మడేల్లి వెంకన్న, సలహాదారు ఎస్ ఎన్ చారి కాంబోజి మహేందర్, బయ్యని రాజు,టి. ఉప్పలయ్య, మెరుగు మల్లేశం, బోళ్ళ హనుమంతు,ఈ రాంప్రసాద్, సజ్జనం మనోహర్, కూరెల్ల యాక స్వామి, పుట్ట సైదులు, ఆవుల సైదులు,బాబు చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**భువనగిరి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా పట్టణంలోని కుమ్మరవాడలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కృష్ణ యాదవ్ సంఘమ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎస్సై మరియు కృష్ణ యాదవ్, యాదగిరి, తాడూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర ఒక చారిత్రక ఘట్టం..

**- భారత్ జోడో యాత్ర చేపట్టి నేటికి సంవత్సరం...**
**-జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు అండెం సంజీవరెడ్డి**




**భువనగిరి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నేటికి సంవత్సరం కాలం పూర్తి అయినందున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విజయోత్సవ పాదయాత్రను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి అనేది తిరోగమనంలో ఉందని, పాతాళానికి చేరిందని, దానికి బదులుగా మత విద్వేషం, మత ప్రాతిపదికన సమాజ విభజన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శక్తుల నుండి దేశాన్ని కాపాడుతూ, దేశ ప్రజలను ఐక్యంగా సమైక్యంగా ఉంచాలనే గొప్ప ఆశయంతో, మరియు అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి బాధలను వింటు వాళ్ళకు భరోసా ఇస్తూ ఎర్రటి ఎండలో, జోరు వానలో మంచు కొండల్లో యాత్రను కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నాలుగు వేల కిలోమీటర్ల (4081)పైగా భారత్ జోడో యాత్ర చేపట్టి, యాత్రలో 12 రాష్ట్రాలతో పాటుగా, 2 కేంద్ర పాలిత ప్రాంతలను కలుపుకుంటూ కొన్ని కోట్ల మంది ప్రజల అభిమానాలను సొంతం చేసుకుని దిగ్విజయంగా కొనసాగిన భారత్ జోడో యాత్ర చేపట్టి నేటికీ ఏడాది అవుతున్న చారిత్రక ఘట్టం సందర్భంగా భువనగిరి లో పాదయాత్ర చేపట్టడం జరిగిందని భారత్ జోడో యాత్ర లక్ష్యం మరియు ఉద్దేశాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. దేశ ప్రజలు రాహుల్ గాంధీని వచ్చే ఎన్నికల్లో భావి ప్రధానిగా బాధ్యతలు అప్పగించేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతాన్ని బూచి గా చూపుతూ పబ్బం గడుపుతున్న వాళ్ళను ప్రజలు రాజకీయ శాశ్వత సమాధి చేసేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, పీసీసీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, పిసిసి నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పీసీసీ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రోత్నక్ ప్రమోద్, మాజీ జడ్పిటిసి కొలుకొండ యాదగిరి, టౌన్ కాంగ్రెస్ అద్యక్షుడు కూర వెంకటేష్, భువనగిరి యూత్ కాంగ్రెస్ జిల్లా మరియు అసెంబ్లీ ప్రెసిడెంట్లు బర్రె నరేష్, ఆయేష్ చిస్తీ, ఓబిసి విభాగం జిల్లా అధ్యక్షుడు గోదా రాహుల్ గౌడ్, మంగ ప్రవీణ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ బబ్లు (మదర్ పాషా ), కిసాన్ సెల్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీలత, శ్రీనివాస్, వెంకటేష్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో దేశభక్తి జాతీయ సమైక్యత భావం ఏర్పడుతుంది

**- తుంగతుర్తి ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య**



**మోత్కూర్ :** ఆజాదీక అమృత మహోత్సవంలో భాగంగా నా మట్టి నా దేశం కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామం లోని ప్రతి ఇంటి నుండి చిటికెడు మట్టిని సేకరించి ఢిల్లీలో అమృతవాటికను నిర్మిస్తారు గురువారం తెలంగాణ మలిదశ అమరుడు శ్రీకాంత్ చారి. పోడిచేడు గ్రామంలో ప్రారంభించి ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరిస్తూ ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి మరియు జాతీయ సమైక్యత భావం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు నెంబర్ కొనతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు మండల ఇంచార్జ్ గౌరు శ్రీనివాస్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు భయ్యని రాజు నాయకులు దీ టి సందీప్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన యాదగిరి సజ్జనం మనోహర్ నర్సింగ్ మహేష్ గుంటి సతీష్ గుదే మధుసూదన్ తిరుమలేష్ పొడిచేడు భూత్ అధ్యక్షులు అధ్యక్షుడు బాల నరసయ్య బండనరసింహ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానం అందుకున్న చిత్తరంజన్



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిదులు మరియు అధికారు ల మీదుగా రాయిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్మీయ సోదరులు చిన్నం చిత్తరంజన్ ఉత్తమ ఉపాధ్యాయుడి సన్మానం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ జన్నాయి కూడా నగేష్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**భువనగిరి :** పుట్టపాక గ్రామానికి చెందిన పున్న బ్రమ్మయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బైక్ మీద నుండి పడి చెయ్యి విరగడంతో అతను చేనేత పని చెయ్యలేక వారి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉంది అని తెలుసుకొని బీజేపీ మండల కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్ వారికి అండగా ఉంటాను అని చెప్పి గురువారం రూ.5000 ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండమీది రాజు, నేలికంటి నర్సింహ, గంజి సునీల్, కొలను నరేష్, పొశం శివ, బడుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న యాదవ్



**మునుగోడు సెప్టెంబర్ 07(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.బుధవారం నల్గొండ జిల్లాకు చెందిన డిగ్రీ విద్యార్థులు మనీషా ,శివాని, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆన్లైన్లో ఫోటో మార్ఫిడి చేసిన డిగ్రీ విద్యార్థుల ఆత్మహత్యకు కారుకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు సింగబోని నరసింహ, నకరికంటి అశోకు, యూత్ అధ్యక్షులు బాల మహేష్, కట్ట పవన్, జాల రాజశేఖర్, ఇదిగోనీ అశోక్, నవీన్ పాల్గొన్నారు.

## మునుగోడు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి: మాధగొని నరేందర్ గౌడ్



**మునుగోడు సెప్టెంబర్ 07(మనం న్యూస్):** మండల కేంద్రంలోని అఖిలపక్ష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాధగోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ మరియు మున్సిపాలిటీగా ప్రకటించి 200 కోట్లతో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఒక జూనియర్ కాలేజ్, టెక్నికల్ కాలేజ్, 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి.అదేవిధంగా ఉప ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలి. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్క దళితులకు దళిత బంధు బీసీలకు బీసీ బందు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న గొల్ల కురుమల గొర్రెలను వెంటనే ఇవ్వాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో అధికార పార్టీ నేతల ఇళ్ల ముట్టడికి కూడా వెనకాడబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధగోని నరేందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు కురుమ, బీఎస్పీ నియోజకవర్గ నాయకులు పందుల సురేష్, మాదిగ బిసి యోజన సంఘం జిల్లా అధ్యక్షులు నేరటి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, ఎస్సీ ఎస్టీ నియోజకవర్గ నాయకులు సునీల్ సులేమాన్, వెంకటేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ కి బుసిరెడ్డి చేయూత



**త్రిపురారం, సెప్టెంబర్ 7 మనం న్యూస్:**

మండలం ఇల్లు లేక అనారోగ్యంతో బాధపడుతున్న ఈదమ్మ కి బుసిరెడ్డి చేయూత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం,త్రిపురారం గ్రామంలోని జంగాల కాలనీకి చెందిన దుగ్గి ఈదమ్మ అనారోగ్యంతో ఇల్లు లేక పూరి గుడిసె లో నివాసం వుంటుందని ఆంధ్రప్రభ కధనం ద్వారా తెలుసుకుని రూ.5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన లిబుసిరెడ్డి పాండురంగారెడ్డిలి బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, బడుగు , బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు, గిరిజనులకు, వికలాంగులకు, అనాధలకు, వృద్దులకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మునుముందు కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మున్ముందు ఇంకా విస్తృతంగా పర్యటించి బాధితులను ఆదుకునేందుకు నా వంతు కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి,సర్పంచులు పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, గేమ్యానాయక్ తండా సర్పంచ్ నరేష్ నాయక్, త్రిపురారం మండలం రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ అనుముల అనంతరెడ్డి, రాష్ట్ర నాయకులు భరత్ రెడ్డి,మాజీ కోఆపరిటివ్ నాగెండ్ల క్రిష్ణారెడ్డి, వివియస్ ప్రసాద్, గోపు కోటిరెడ్డి,గోపు శ్యాం సుందర్ రెడ్డి,కోమటి మధు,అనుముల కోటేష్, ఇస్రం లింగస్వామి, కోటిరెడ్డి,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.